AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
ఆదివారం 23, మార్చి 2025 | సంపుటి : 15 | సంచిక : 153 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్



## సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గుతుంది

- మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం
- సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన పౌరులమవుతాం
- డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సిఎం స్టాలిన్

వివరాలు 2లో..

జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు.

# దక్షిణాదిని దెబ్బ తీసే కుట్ర

- ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు
- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి
- ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి
- చెన్నై సమావేశంలో సిఎం రేవంత్ విమర్శలు

వివరాలు 2లో..



డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమి టేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్య మంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలి మిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయ ంగా ప్రాధాన్యత సం తరించుకుంది. లోక్‌సభ నియోజకవ ర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు.

## స్టాలిన్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

### బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను

### కేంద్ర మంత్రి బండి సంజయ్



స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్ది రోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పే శారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు.

వివరాలు 2లో..

## మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లే ప్రమాదం
కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష
మాజీ మంత్రి కేటీఆర్



## హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి

కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత



పేజీ 2లో

## మంత్రి కోమటిరెడ్డిపై బిఆర్ఎస్ హక్కుల నోటీస్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.





## రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

- నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సిఎం
- రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

2

## తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

- ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం
- ఏపిలో కూటమి వల్లనే బాబు విజయం
- కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్

పేజీ 4లో





# స్టాలిన్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

### బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను

### కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి

### కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :

బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశానని. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలని డిమాండ్‌చేశారు. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతా నికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయన్నారు. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని కోరారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు. అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరఫున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించాలన్నారు. కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు.. తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్‌కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని కవిత గుర్తు చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

### నిధులకు కొరత లేదన్న డిప్యూటి సిఎం

### రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# వివాఖ మేయర్‌పై అవిశ్వాసానికి రం గం సిద్ధం

### కలెక్టర్‌కు కూటమి కార్పోరేటర్ల నోటీస్

విశాఖపట్టణం విశాఖపట్నంలో రాజకీయాలు రంజుగా మారుతున్నాయి. వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి కూటమి పార్టీలు సిద్ధమయ్యాయి. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కూటమి నేతలు జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానంపై నోటీస్ ఇచ్చారు. కొద్దిరోజుల క్రితమే మేయరుపై అవిశ్వాసం పెట్టడానికి టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు సంతకాలు సేకరించారు. టీడీపీ అధిష్టానం ఆదేశాల మేరకు నగర ఎమ్మెల్యేలు జీవీఎంసీ మేయర్ పీఠాన్ని దక్కించుకునే దిశగా వ్యూహాలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వైసీపీ మేయరుపై అవిశ్వాసానికి సర్వం సిద్ధం అయింది. విశాఖ నగరంలో మొత్తం 98 కార్పోరేటర్ స్థానాలు ఉన్నాయి. వంశీ కృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందటంతో ప్రస్తుతం 97 మంది కార్పొరేటర్లు ఉన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ తరపున 29 మంది కార్పోరేటర్లుగా గెలిచారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 11 మంది వైసీపీ నుంచి టీ-డీపీలోకి వచ్చారు. జనసేనకు ముగ్గురు కార్పోరేటర్లు ఉండగా..వైసీపీ, స్వతంత్ర కార్పోరేటర్లు ఏడుగురు జనసేనలో చేరారు. బీజేపీ నుంచి ఒకరు కార్పోరేటర్‌గా గెలవగా.. వైసీపీ నుంచి ఒకరు చేరారు. సోమవారం మరో తొమ్మిది మంది టీ-డీపీలో చేరడానికి సిద్ధమయ్యారు. వీరితో పాటు- విశాఖపట్నం, అనకాపల్లి కూటమి తరపున గెలిచిన

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

### ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు

### సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి

### ఆర్థికంగానూ దక్షిణాదికి

### కేంద్రం మొండిచేయి

### చెన్నై సమావేశంలో సిఎం రేవంత్ విమర్శలు

చెన్నై, అక్షిత ప్రతినిధి :







డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు- పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు.

## సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గుతుంది

### మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం

### సొంత దేశంలోనే అధికారం

## కోల్పోయిన పౌరులమవుతాం

### డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సిఎం స్టాలిన్

జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించ లేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని అన్నారు. ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన నేతలంతా హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, బిఆర్ఎస్ తరపున కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. ఇక కేరళ నుంచి ముఖ్యమంత్రి విజయన్, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ హాజరయ్యారు. ఏపీ నుంచి పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా గైర్హాజరయ్యారు.

## మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

### డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లే ప్రమాదం

### కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష

### మాజీ మంత్రి కేటీఆర్



కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.



# పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు...!






## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

## ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పదవ తరగతి పరీక్ష లు జరుగుతున్న సందర్భంగా స్థానిక సెంట్ మేరీస్ స్కూల్, ధర్మకంచ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలని శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా చూసి..విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో రవి కుమార్ సహాయ



సంచాలకులు ( ప్రభుత్వ పరీక్షల విభాగం ),చీఫ్ సూపరింటెండెంట్ లు శోభన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లీకైన తెలుగు పేపర్ పై గుట్టుగా దర్యాప్తు

## జిల్లా విద్యాధికారులు



**నకరేకల్ అక్షిత ప్రతినిధి**

నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని కడపర్తి రోడ్ నందు ఎస్ఎల్బీసీ బాలికల గురుకుల పాఠశాల సెంటర్లో తెలుగు పేపర్ పరీక్ష స్టార్ట్ అయిన 10 సెకన్లలో లీక్ కావడంపై ఎన్నో అనుమానాలకు దారితీస్తుంది, దీనిపై స్పందించిన విద్యాధికారులు గుట్టుగా సరి సప్పుడు కాకుండా విచారణ చేపట్టారు, ఎగ్జామ్స్ సెంటర్లోకి మొబైల్ ఎలా వెళ్లిందని, దానిపై ఫోటో తీసింది ఎవరని, బయటికి పంపించింది ఎవరని, లీకైనా క్వశ్చన్ పేపర్ ను జిరాక్స్ సెంటర్ కు ఎవరి ద్వారా వెళ్లిందని, జీరాక్స్ తీసిన ఆన్సర్ షీట్ ఎవరి ద్వారా ఎగ్జామ్స్ సెంటర్ కు పంపించారని, ఇలా పలు రకాల ఆరోపణలపై గుట్టుచప్పుడు కాకుండా విచారణ చేపట్టారు, దీనికి ముఖ్య కారణమైన రూమ్ ఇన్విజిలేటర్ సుధారాణి ని విధుల నుండి తొలగించామని, అలాగే పేపర్ లీకేజీకి ఫోటో తీయటానికి కారణమైన విద్యార్థిని ని రెండు సంవత్సరాల పాటు ఎగ్జామ్స్ రాయకుండా డిపార్ చేసినట్టు తెలిపారు ఎగ్జామ్స్ సెంటర్ చీఫ్ సూపర్డెంట్ పోతుల గోపాల్, ను అలాగే డిపార్ట్మెంట్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డి, లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ విధుల నుండి తొలగించా మనీ తెలిపిన విద్యాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎంఈఓ జిల్లా విద్యాధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్ లపై యువత అప్రమత్తంగా ఉండాలి

## సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా ఉద్యోగుల సంఘం టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల కేంద్రంలో మద్యపానం దుమపానం మదకద్రవ్యాలు వాడకం ఆరోగ్యానికి హానికరం అంటూ యువతకు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు బెట్టింగ్ యాపులకు గురి కావద్దని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం యువతకు అందిస్తుందని కోక్య నాయక్ తండ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువతకు అవగాహన కల్పిస్తూ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత, ఆశా కార్యకర్తలు సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్. మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి,పోతరాజు శిరీష,గ్రామ పంచాయతీ సిబ్బందిలు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**



నిరుపేదలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో వరం లాంటిదని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన సంఘం స్వరూప ఇటీవల హాస్పిటల్ లో చికిత్స తీసుకోగా బిల్లులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి అందించగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంజూరు చేయించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రూ.10,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన సంగం స్వరూప ఇటీవల అనారోగ్యం కారణంగా హాస్పిటల్లో వైద్యానికి అయినటువంటి ఖర్చుల బిల్లులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో సీఎంఆర్ఎఫ్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంజూరు చేయించారని ఆయన అన్నారు. సీఎం సహాయ నిధి నుండి బాధిత కుటుంబానికి చెక్కును ఇప్పించడం జరిగిందన్నారు. అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొంది ఎవరైనా ఉంటే వారికి అండగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఉన్నాడని యువజన రాష్ట్ర నాయకులు అనుమండ్ల రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు మాదాస్ మురళి గౌడ్, మైనార్టీ నాయకులు రం పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ రోడ్ లో గల కాకతీయ హైస్కూల్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షను, నిర్వహించిన తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు.ప్రశ్న పత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో వచ్చార, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో తాగునీటి వసతి, విద్యుత్తు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. జిల్లాలో 11901 విద్యార్థులకు గాను 11876 మంది విద్యార్థులు హాజరుకాగా 25 మంది గరిహాజరయ్యారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సూర్యాపేట తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ శ్రీహరి పాల్గొన్నారు




# అకాల వర్షం అపార నష్టం



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

వడగళ్ల వర్షం బీభత్సానికి రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో రైతులకు భారీ పంట నష్టం జరిగింది. శుక్రవారం రాత్రి కురిసిన వడగళ్ల వర్షానికి మొక్కజొన్న పంట నేలకొరిగింది. మండల వ్యవసాయ అధికారి నరేష్ నేలకొరిగిన మొక్కజొన్న పంటను శనివారం పరిశీలించారు. మండల పరిధిలోని సుమారుగా 35 ఎకరాల మొక్కజొన్న పంట నష్టం జరిగిందని అన్నారు. నేలకొరిగిన మొక్కజొన్న పంట ను కాపాడుకోవడానికి రైతులకు పలు సూచనలు ఇచ్చారు.

# అగ్ని గుండాల వారానికి పటిష్టమైన బందోబస్తు

**౹౼ కొమురవెల్లి అక్షిత న్యూస్:**

శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా పదవ ఆదివారం చివరి వారం అగ్నిగుండాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినది.తేదీ: 23-03-2025 చివరి ఆదివారం అగ్నిగుండాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి బందోబస్తును 3 సెక్టార్లుగా విభజించడం జరిగింది.టెంపుల్ ఆవరణ చుట్టుపక్కల దర్శన ప్రదేశాలు ఒక సెక్టరుగా. తోటబావి అగ్నిగుండాల ప్రదేశంరెండవ సెక్టార్గా. పార్కింగ్ ప్రదేశాలు మూడవ సెక్టార్గా. విభజించడం జరిగింది. ప్రతి ప్రదేశాన్ని పరిశీలించి భారీ కేటింగ్ తదితర అంశాల గురించి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు.వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగింది. కంట్రాల్ రూంను ఏర్పాటు చేస్తున్నాం ప్రతి డిపార్ట్మెంట్ సంబంధించిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. మరియు విఐపి దర్శనం,శీఘ్ర దర్శనం,సాధారణ దర్శనం మూడు విభాగాలుగా విభజించడం జరిగింది. పెద్ద తోట బావి పెద్దపట్నం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది, పార్కింగ్ ప్రదేశాలలో మరియు టెంపుల్ ఆవరణలో 80 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘాఏర్పాటు చేయడంజరుగుతుంది. అడిషనల్ డీసీపీ 01, ఎసిపిలు,04సిఐలు13, ఎస్ఐలు30ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్లు,కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు,మహిళ హోంగార్డులు, షీ టీమ్స్, యాక్సెస్ కంట్రోల్, రోప్ పార్టీ మొత్తం అధికారులు సిబ్బంది 270, మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ మేడమ్ తెలిపారు.పార్కింగ్ ప్రదేశాలుతోటబావి సమీపంలో ఎడమవైపు చుట్టు కాంపౌండ్ వాళ్ళు ఉన్న ప్రదేశంలో విఐపి పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.చేర్యాల,కిష్టంపేట మరియు సిద్దిపేట,కొమురవెల్లి కమాన్ నుండి వచ్చే వాహనదారులు కొమురవెల్లి బస్టాండ్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.హైదరాబాద్, ప్రజ్ఞాపూర్, కొడకండ్ల,చిన్న కిష్టాపూర్ కొండపోచమ్మ టెంపుల్ నుండి వచ్చే వాహనదారులకు పెట్రోల్ పంపు వెనుక భాగమున, పద్మశాలి నిత్య కళ్యాణ సత్రం ఎడమ వైపు ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.పార్కింగ్ ప్రదేశాల్లో తప్ప ఇతర ప్రాంతాలలో ఎవరువాహనాలు పార్కు చేసుకోవద్దు. వాహనాలు టెంపుల్ ఆవరణలోనికి అనుమతి లేదు.శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి పదవ ఆదివారం చివరి వారం అగ్నిగుండాలకు వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి వాహనాలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసి ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకుని వెళ్లాలని కమిషనర్ మేడమ్ సూచించారు.



# జర్నలిస్టుపై అక్రమ కేసులు





## కలెక్టర్ బహిరంగ విచారణ జరిపించాలి

## ఆర్డీవో శ్రీనివాసులకు వినతి పత్రం

## అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

## జర్నలిస్టు సంఘాల డిమాండ్

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో జర్నలిస్ట్ కాంపాటి సందీప్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు దొంతగాని రాజా రమేష్, టియుడబ్ల్యుజే,143 నియోజక వర్గ అధ్యక్షులు త్రిపురం రమేష్ రెడ్డి, ఆత్మూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం హుజూర్ నగర్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్డిఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గ రాజ్ న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ కంపాటి సందీప్ పై మఠంపల్లి తహసిల్దార్ అక్రమంగా కేసు పెట్టారని ఈ విషయంపై కలెక్టర్ బహిరంగ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మఠంపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులతో మండలంలోని భూముల వివరాలను స్కాన్ చేయించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు విధి నిర్వహణలో భాగంగా వీడియోలు తీసిన కంపాటి సందీప్ పై తాహసిల్దార్ అక్రమ కేసు పెట్టారని అన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేత ప్రభుత్వ రికార్డులను స్కాన్ చేయించిన అధికారులు వారి ఉద్యోగాలు కాపాడుకునే క్రమంలో వీడియో తీసిన జర్నలిస్ట్ పై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు.ప్రైవేట్ వ్యక్తులు రెవెన్యూ కార్యాలయంలో ఎలా స్కాన్ చేస్తారని ప్రశ్నించారు. ఆ సమయంలో తాహసిల్దార్ లేకున్నా తాను అక్కడే ఉన్నానని చెబుతూ తన విధులకు ఆటంకం కలిగించారని ఆరోపిస్తూ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ బహిరంగంగా విచారణ చేయాలని కోరారు. అక్రమ కేసును వెంటనే తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి పిల్లలమర్రి శ్రీనివాస్ జానీ పాషా, దినం కొండ శేషం రాజు, నాగుల్ మీరా,పాలేల్లి నరేష్, ఏరా బోలు వెంకట్ రెడ్డి, రమేష్, తండు వెంకన్న, తండు నరేష్, లక్ష్మణ్, దొంతగాని రమేష్,రుద్ర పంగు శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజ్ రియింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి...

## ౹౼చాలా యాజమాన్యాలు దీనావస్థలో ఉన్నాయి...!

## బకాయిలు చెల్లిస్తే వ్యవస్థ మొత్తం డస్ట్ పట్టకుండా ఉంటుంది...!!

## అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రంలో అత్యంత పేదవారి కోసం ప్రొఫెషనల్ కోర్స్ మెడికల్ ఫార్మసీ, ఎంబీఎ... తదితర కోర్సుల కోసం మొట్ట మొదటిసారిగా డబ్బులు లేకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీలం దరికి... చదువుకోవడానికి అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారు.2014లో ప్రభుత్వం మారినప్పుడు రూ.1508కోట్ల బాకీ ఉంది.

ఆనాడు అధికారులు చెప్పిన కూడా అప్పటి ప్రభుత్వం మేం కట్టమని చెప్పారు. కానీ ఆనాటి సీఎం ఇది కరెక్ట్ కాదు. ప్రభుత్వాలు కొనసాగుతూనే ఉంటాయి. పేదవాళ్ల అందరికి తప్పనిసరిగా రూ.1508కోట్ల73లక్షలు ఉంటే ఆనాడు ఇచ్చారు.అప్పటి నుంచి 2014నుంచి 2023వరకు ప్రతి సంవ త్సరం రూ.2300 నుంచి రూ.2500కోట్లు ఖర్చు అవుతుంది. ఇందులో ఏంటిఎఫ్, ఆర్టిఎఫ్ ఉంటాయి.ముందుగా స్టూడెంట్ కి సంబందించిన మైంటెనెస్ ఫీజ్ డైరెక్ట్ వేస్తారు. విద్యార్థుల రియింబర్స్ మెంట్ మొత్తం కూడా మేనేజ్మెంట్ అకౌంట్లోకి వేస్తారు. ఏంటిఎఫ్ ఇచ్చిన తరువాత ఆర్టిఎఫ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోని ఇవ్వడం జరిగింది.ప్రభుత్వాలు ఉన్నప్పుడు విద్యాశాఖ మంత్రి, సంబంధి త శాఖల వద్ద 2014నుంచి 2024వరకు అనేకసార్లు సమావేశాలు ఏర్పాటు చేసిన సమయంలో ప్రతి సంవ త్సరం బకాయిలు పెండింగ్ ఉన్నప్పుడు కొద్దీ కొద్దిగా క్లియర్ చేయాలనీ నిర్ణయం తీసుకున్నారు. 9సం.రాల్లో రూ.18వేల 500కోట్లు ఇవ్వడం జరిగింది.ఈ కొత్తగా వచ్చిన ప్రభుత్వంలో చాలా వరకు బకా యిలు ఉన్నాయి. 15నెలల్లోనే రూ.8వేల కోట్ల బకాయిలు అయ్యాయి.ఈ రాష్ట్రంలో ఈనాడు అనేక మంది నిరుద్యోగులు జూనియర్, డిగ్రీ కాలేజీ లు స్థాపితం చేసుకున్నారు.ఇందులో చాలా యాజమాన్యాలు కిరాయి తీసుకోని నడిపిస్తున్నారు. ఎలక్ట్రాసిటీ బిల్లు, కిరాయిలు కట్టలేక పోతున్నారు. విద్యార్థులకు సంబందించిన ఇన్ఫ్ స్ట్రక్చర్ ఫీజ్ కట్టలేక పోతున్నారు.. ఈ ప్రభుత్వం బకాయిలను దఫా దాఫాలుగా వెంటనే ఇవ్వాలని కోరుతున్నాం. ఇలాగే కొనసాగితే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కాలేజీలు ఈ సంవత్సరమే మూయ పడతాయి.యాజమాన్యాలందరూ ఉద్యోగాలు కల్పిస్తూ ఇవాళ తెలంగాణలో అనేక కాలేజీలను స్థాపించారు..వాళ్ళు ఎవరికి పోటీ కాదు.ఈనాడు చాలా యాజమాన్యాలు దీనావస్థలో ఉన్నాయి. దయచేసి రూ. 8వేల కొట్ల బకాయిలను ముందుగా గ్రీన్ ఛానెల్ పెట్టి ఇవ్వన్నీ క్లోజ్ చేస్తేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుంది.కాబట్టి ఈ వ్యవస్థ మొత్తం డస్ట్ పట్టకుండా ఉంటుంద ని తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన గళం

## సంపాదకీయం...

**తను చెప్పిన మాటలకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం నడుచుకుంటోంది. ప్రభుత్వ రంగ బ్యాంకులు స్వయంప్రతిపత్తి సంస్థలని, వాటి రోజువారీ పనిలో తాము జోక్యం చేసుకోబోమని ఇటీవల ప్రధాని చెప్పారు. మరోపక్క కేంద్ర ఆర్థిక శాఖ తాను ఆమోదించిన బ్యాంకు యాజమాన్య, ఉద్యోగ సంఘాల మధ్య జరిగిన ద్వైపాక్షిక ఒప్పందాలను తానే బేఖాతరు చేస్తోంది. వేతనాలు, అలవెన్సులు, ఇతర సౌకర్యాలకు అదనంగా బ్యాంకులకు వచ్చే లాభాలను బట్టి అందరికీ ప్రోత్సాహకాలు ఇవ్వాలనేది ఒప్పందం. దీనికి విరుద్ధంగా కేవలం 3 శాతంగా ఉండే పైస్థాయి అధికారులకు మాత్రమే ప్రోత్సాహకాలను ఇవ్వాలని ఆర్థికశాఖ నోటిఫికేషన్ ఇచ్చింది.ప్రభుత్వ రంగం బ్యాంకుల్లో సిబ్బంది తగ్గిపోయి పని చేస్తున్న ఉద్యోగులపై ఆ భారం పడుతోంది. ఉద్యోగులు పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఖాతాదారుల సేవలపై దుష్ప్రభావం పడుతోంది. బ్యాంకుల విలీనాలు, శాఖల మూసివేత పర్యవసానంగా సిబ్బంది సంఖ్య తగ్గడమేగాక ఒత్తిడిని తట్టుకోలేక ఉద్యోగాలను వదిలిపెట్టిపోయే వారి సంఖ్య కూడా పెరిగింది.**




2012-13లో మొత్తం ఉద్యోగుల సంఖ్య 8,01,659 కాగా 2023-24 నాటికి అది 7,46,679కి తగ్గిపోయింది. అంటే 54,980 మంది ఉద్యోగులు తగ్గారు. బ్యాంకులు నిర్వహించే వ్యాపార లావాదేవీల మొత్తం మాత్రం ఇదే కాలంలో రూ.102 లక్షల కోట్ల నుండి రూ.224 లక్షల కోట్లకు పెరిగింది. ఒక్కో ఉద్యోగి టర్నోవర్ రూ.12 కోట్ల నుండి రెండున్నర రెట్లు పెరిగి రూ.30 కోట్లకు చేరింది. మరోపక్క బ్యాంకుల్లో ఉద్యోగాలకోసం లక్షలాదిమంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు .పెరుగుతున్న వ్యాపారానికి తగిన విధంగా సిబ్బంది నియామకాలు జరగడం లేదు. మరోపక్క ప్రైవేటు బ్యాంకుల్లో 2012-13లో 2,69,941 మంది ఉద్యోగులు ఉండగా వారి సంఖ్య 2023-24లో 8,46,530కి పెరిగింది. ప్రైవేటు రంగంలో ప్రతీ ఉద్యోగి టర్నోవరు రూ.11 కోట్ల నుండి రూ.16 కోట్లకు మాత్రమే పెరిగింది. ప్రైవేటు రంగ బ్యాంకులతో పోల్చుకుంటే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సిబ్బంది సంఖ్య గణనీయంగా పెరగాల్సి వుండగా దానికి బదులు తగ్గిపోయింది!మామూలు వ్యాపారానికి తోడుగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ బీమా యోజన వంటి అనేక పథకాలను ప్రభుత్వ రంగ బ్యాంకులు నిర్వహిస్తున్నాయి. ప్రైవేటు రంగ బ్యాంకులకు ఈ పని ఉండదు. ప్రభుత్వ రంగ బ్యాంకులు 2023-24లో అత్యధికంగా నికర లాభం ఒక లక్షా 41 వేల కోట్లు ఆర్జించాయి. 2024-25 అర్ధ సంవత్సరంలోనే రూ.85,520 కోట్ల నికర లాభం ఆర్జించాయి. మోడీ ప్రభుత్వానికి%ఔ%బ్యాంకుల లాభాలలో తన వంతు వాటాగా డివిడెండ్‌ను కాజేయడం మీద ఉన్న శ్రద్ధ%ఔ%వ్యాపారానికి తగినంత సిబ్బందిని నియమించడంలో కాని, ఖాతాదారుల సేవలను మెరుగు పరచడంలో కాని లేదు.కేంద్ర ప్రభుత్వ విధానాల వలన ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పర్మనెంట్ పనులను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో చేయి స్తున్నారు. కొన్ని కీలకమైన పనుల్లో కూడా వీరిని నియమించడం బ్యాం కుల రక్షణకు ప్రమాదమే కాక, వీరి ఉద్యోగాలకు రక్షణ లేనందున వారి పనిలో నాణ్యత కూడా తగ్గుతుంది. వీరందరినీ పర్మనెంట్ చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.ఇతర కార్మిక, ఉద్యోగ వర్గాల మాదిరిగానే బ్యాంక్ ఉద్యోగులు కూడా పెన్షన్ సంస్కరణల దుష్ఫలితాలను ఎదుర్కొంటున్నారు. 2010 ఏప్రిల్ ఒకటవ తేదీ, ఆ తర్వాత చేరిన ఉద్యోగులకు, అధికారులకు 1995, 1996 పెన్షన్ విధానాన్ని వర్తింపజేయడం లేదు. వీరికి నిర్ధారణగా ఇంత పెన్షన్ వస్తుందని లేదు. కొత్త పెన్షన్ స్కీమును అమలు చేస్తున్నారు. పెన్షన్ లేదా ఆదాయం కోసం చెల్లింపులు చేయడం మినహా ఇంత పెన్షన్ లేదా ఆదాయం వస్తుందన్న గ్యారంటీ లేదు. వీరికి 1995, 1996 పెన్షన్ రెగ్యులేషన్లను వర్తింపజేయాలి.1995, 1996 పెన్షన్ రెగ్యులేషన్లు అమలవుతున్న బ్యాంకు ఉద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పెన్షన్ అప్‌డేషన్ లేదు. తాజాగా జరిగిన ఒప్పందం వరకూ పెన్షన్‌ను అప్‌డేట్ చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.సెంట్రల్ సివిల్ సర్వీసెస్ పెన్షన్ రూల్స్ వర్తించే ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం గ్రాట్యుటీని రూ. 25 లక్షల వరకు పెంచి పూర్తిగా ఆదాయ పన్ను నుండి మినహాయించింది. బ్యాంకు ఉద్యోగులకు, ఇతరులకు కూడా గ్రాట్యుటీ చెల్లింపు (సవరణ) చట్టం-2018ని వర్తింపజేసి గ్రాట్యుటీని రూ.25 లక్షలకు పెంచి, పూర్తి మొత్తాన్ని ఆదాయ పన్ను నుంచి మినహాయించాలి.కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులపైన, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులపైన సామర్థ్యం పేరుతో పదే పదే దాడి చేస్తోంది. ముందస్తుగా పదవీ విరమణ చేయించే ప్రయత్నం చేస్తోంది. ఈ సారి వంతు ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులది. 55, 57, 58 సంవత్సరాల వయస్సుకు చేరుకున్న అందరు ఉద్యోగుల, అధికారుల సామర్థ్యాన్ని ప్రతీ నెలా పరీక్షించి తమకు నివేదికలు పంపాలని 2024 సెప్టెంబర్ 26న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అన్ని బ్యాంకులకు ఆదేశాలు పంపింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం అంకిత భావంతో పని చేస్తున్న ఉద్యోగుల, అధికారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీస్తుంది. ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడుతుంది. ఒప్పందాల ద్వారా పని కోసం నిర్దేశించిన నిబంధనలు ఉండగా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం ప్రభుత్వ రంగ బ్యాంకుల స్వయంప్రతిపత్తికి హానికరంగా మారుతుంది. ఆ ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలి. అమలులో ఉన్న బ్యాంక్ చట్టాల ప్రకారం, ఉద్యోగుల నుండి ఒకరిని, అధికారుల నుండి ఒకరిని ప్రభుత్వ రంగ బ్యాంకుల బోర్డులలో డైరెక్టర్లుగా నియమించాలి. గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం యూనియన్లు పంపిన ప్యానెళ్ల నుండి డైరెక్టర్ల నియామకాలు చేయడం లేదు. చట్టాన్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వమే ఉల్లంఘిస్తోంది.ఒక్క ఇండిస్టియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచే కాకుండా ప్రతీ ప్రభుత్వ రంగ బ్యాంక్‌లో ప్రభుత్వ వాటాను మైనారిటీ స్థాయికి దిగజార్చేందుకు మోడీ ప్రభుత్వం ఒక్కొక్కటిగా చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా బ్యాంకులను విలీనం చేసి ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్యను 12కు తగ్గించింది. బ్యాంకింగ్ వంటి వ్యూహాత్మక రంగాలలో కూడా ప్రభుత్వ రంగంలో ఒక్క బ్యాంక్‌ను మాత్రమే ఉంచి తక్కిన బ్యాంకులన్నింటినీ ప్రైవేటీకరించడం మోడీ ప్రభుత్వ విధానం. ఆ ఒక్క బ్యాంకులో కూడా ప్రభుత్వానికి మైనారిటీ వాటాయే ఉంటుంది. ఈ విధానంలో భాగంగానే ప్రభుత్వ రంగ బ్యాంకులను బలహీనపరిచే ప్రయత్నం చేస్తోంది. కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు నిర్దేశిత కాలానికి మాత్రమే (ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లొరుమెంట్) ఉద్యోగులను నియమిస్తున్నాయి. బ్యాంక్ ఉద్యోగుల మాదిరిగానే ఇతర రం గాలలోని ఉద్యోగులు, కార్మికులు కూడా అవే సమస్యలను ఎదు ర్కొం టున్నారు. ఖాళీల భర్తీ, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయక పో వడం, కొత్త పెన్షన్ స్కీమునే రద్దు చేయకుండా కొనసాగిం చడం, ప్రైవేటీకరణ ప్రయత్నాలు, ముందస్తుగా పదవీ విరమణ చేయించే ప్రయత్నాలు ముమ్మరం చేయడం, ఒప్పందాలను, చట్టాలను ప్రభుత్వమే ఉల్లంఘించడం తదితర సమస్యల పరిష్కారం కోసం ఇతర రంగాలలోని ఉద్యోగులు కూడా పోరాటాలలోకి వస్తున్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు

**అక్షిత :వికారాబాద్: బ్యూరో**

కలెక్టరేటలోని సమావేశం మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహనీయుల జయంతి ఉత్సవాలను విజవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తు తరాలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిభా పూలే జీవిత చరిత్రలు తెలుసుకునే విధంగా చిత్ర, నాటక ప్రదర్శన ద్వారా తెలిపే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఎస్సీడీడబ్ల్యుఓ మల్లేశం, డిఎండబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, డిఐఓ శంకర్ నాయక్, దళిత సంఘాల నాయకులు రాజలింగం, కృష్ణయ్య, నర్సింలు, రామచంద్రయ్య, అశోక్ కుమార్, జగదీశ్వర్, మల్లేశం, ఆనంద్ ఈదన్నోళ్ళ. రాజు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

### ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం
### ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం
### కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్

**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :**



రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.





# ముగ్గురు చైన్‌స్నాచర్లతో పాటు ఒక దొంగను అరెస్టు చేసిన పోలీసులు

## మూడు వేర్వేరు సంఘటనల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు చైన్ స్నాచర్లతో పాటు కారులో డబ్బు బ్యాగును చోరీ చేసిన కారు డ్రైవర్‌ను పోలీసుల అరెస్టు చేసారు






**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసు వివరాలు ఈ కేసు సంబందించి పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు వరంగల్ కోట చెందిన చాపర్తి రాజేష్ (30) ఇస్త్రీ షాపు నిర్వహిస్తూ దీని ద్వారా వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడం నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో చైన్ స్నాచింగ్ ద్వారా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా ఈ నెల 11వ తారీకున హనుమకొండ రెడ్డి కాలనీలో ఒంటరిగా వెళ్ళుతున్న ఓ మహిళ మెడలో వున్న రెండున్నర తూలాల బంగారు గొలుసును ద్విచక్ర వాహనంపై బలవంతంగా లాక్కోని అక్కడి నుండి తప్పించుకొని పోయాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు, సిసిఎస్ పోలీసులతో కలిసి దర్యాప్తు చేసి ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడుని పోలీసులు ఈ రోజు ఉదయం పెద్దమ్మగడ్డ ప్రాంతంలో అరెస్టు చేసి విచారించగా నిందితుడు గతంలో ఇదే తరహాలో నాలుగు చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు,మట్టెవాడ,ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు. నిందితుడి నుండి సిసిఎస్ పోలీసులు సుమారు 4లక్షల 75వేల రూపాయల విలువ గల బంగారం, పది వేల రూపాయల నగదు, ఒక ద్విచక్రవాహనం, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసు వివరాలు

ఈ కేసుకు సంబంధించి పోలీసులు అరెస్టు చేసిన నిందితులు తాళ్ళపల్లి సంపత్ కుమార్(39), ఐనవోలు, ప్రస్తుతం గోకుల్‌నగర్‌లో నివాసం,హనుమకొండకు చెందినవాడు కాగా మరో నిందితడు చుక్క మురళీ(26),నడికుడ గ్రామం, హన్మకొండకు చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. నిందితుల్లో ఒకడ్కైన సంపత్‌కుమార్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ, వచ్చిన డబ్బులతో బెట్టింగ్ యాప్‌ల ద్వారా బెట్టింగ్ కాసి డబ్బులు నష్టపోయి ఆటో రుణానికి సంబంధించి నెలసరి వాయిదాలు కట్టకపోవడం సులభంగా డబ్బు సంపాదించాలను కున్నాడు. ఈ కేసులోని మరో నిందితుడు ఇచ్చిన సలహా మేరకు ఈ ఇద్దరు నిందితులు నిన్నటి రోజున కిరాణ షాపులో బిస్కెట్ ప్యాకెట్ కొనుగోలు చేస్తున్నట్లుగా నటిస్తూ సదరు కిరణాం షాపు యజమానురాలి మెడలోని రోల్డ్‌గోల్డ్ గొలుసును లాక్కోని అక్కడి నుండి ఆటోలో పారిపోయారు. ఈ ఘటనపై కాజీపేట పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టి నేరం జరిగిన ఇరువై నాలుగ గంటలోపే నిందితులను ఈరోజు ఉదయం ఫాతిమా సెంటర్‌లో అరెస్టు చేసి వీరి నుండి రోల్డ్‌గోల్డ్ గోలుసుకున్న సూమారు 15వేల రూపాయల విలువ గల 2.750 గ్రాముల బంగారంతో పాటు ఒక ఆటో, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో కారులో జరిగిన చోరీకి సంబంధించి వివరాలు

పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు కార్తీక్ (35), కర్నాటక రాష్ట్రం, ప్రస్తుతం వనస్థలి పురం నివాసం వుంటున్నాడు. నిందితుడు గత రెండు సంవత్సరాలుగా హైదరాబాద్‌కు హెూటళ్ళ వ్యాపారం నిర్వహించే చెందిన స్వాతి కిరణ్ వద్ద కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు.నిండితుడు జల్సాలకు అలవాటు పడ్డాడు. సులభంగా సంపాదించాలనుకున్న నిందితడు ఆవకాశం కోసం ఎదురు చూసాడు. ఇంటలో కారు యాజమాని తన వ్యాపార భాగస్వామి గూడమల్ల వినయ్‌కుమార్ కలిసి కారులో ఈ నెల 18వ తేదిన కాజీపేటకు చేరుకోని ఇక్కడే హెటల్ వ్యాపారం లావాదేవీల సంబంధించి 8లక్షల డబ్బు బ్యాగును తీసుకున్న బాధితుడు వినయ్‌కుమార్ డబ్బు బ్యాగును తాను ప్రయాణిస్తున్న కారులో వెనుక భాగంలో భద్రపర్చాడు. సూమారు రాత్రి 9గంటలకు భీమారంలో ఒక హెూటల్‌లో రూం సేదతీరిన వ్యాపారస్తులు నిందితుడ్కైన కారు డ్రైవర్ భోజనానికి వెళ్ళుతున్నట్లు వెళ్ళి కారులో వ్యాపారస్తులు భద్రపర్చిన ఎనిమిది లక్షల రూపాయల బ్యాగ్‌ను దొంగలించి అక్కడి నుండి పారిపోయినాడు. ఈ సంఘటనపై వ్యాపాస్తులు ఇచ్చిన ఫిర్యాదు అధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కేయూసి ఇన్స్ స్పెక్టర్ రవికుమార్. టెక్నాలజీని వినియోగించుకోని ఈ రోజు ఉదయం హైదరాబాద్ వనస్థలిపురంలో నిందితుడుని అరెస్టు చేసిన అతని వద్ద వున్న 8లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

పై మూడు సంఘటనల్లో నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన క్రైమ్స్ డిసిపి జనార్ధన్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,ఏసిపిలు మధుసూదన్,దేవేందర్ రెడ్డి,నందిరాంనాయక్, తిరమల్ ఇన్స్‌స్పెక్టర్లు బాలాజీ,సతీష్,రవికుమార్,సుధాకర్ రెడ్డి ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు సిసిఎస్, టాస్క్‌ఫోర్స్, హన్మకొండ, మట్వాడా,కాజీపేట పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఖమ్మంలో బిఆర్ఎస్వి జిల్లా నాయకుల ముందస్తు అరెస్ట్




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్యమాలను నిషేధిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా ఇచ్చిన సర్క్యులర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల జేఏసీ చలో ఓయూ పిలుపు మేరకు ఖమ్మం జిల్లాలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం జిల్లా నాయకులు లింగనబోయిన సతీష్ కోడిరెక్క ఉమాశంకర్ దరిపల్లి వీరబాబు బెల్లంకొండ గోపి వాసంశెట్టి సాయి ఫక్రు లను ఖమ్మం రెండవ టౌన్ ఖానాపురం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

# అల్కహాలు అనర్ధాల పై అవగాహన కార్యక్రమం




**వరంగల్, అక్షిత బ్యూరో:**

మానవత స్వచ్ఛంద సంస్థ, మై ఛాయిసెస్ ఫౌండేషన్ అద్వర్యంలో కరీమాబాద్ లక్ష్మీనగర్ లో అల్కహాలు అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిధులుగా లక్క శ్రీకాంత్ అల్కహాలు తాగడం వల్ల ఎన్నో అనార్ధాలు జరుగుతాయని, కుటుంబంలో ఎన్నో ఘర్షనలు, పంచాయతిలు, జరుగుతాయి అని, అల్కహాలు వల్ల నష్టాలు, చక్కగా వివరించారు, మై ఛాయిసెస్ ఫౌండేషన్ కోఆర్డినేటర్,గుజ్జర్ రీనా కుటుంబలో జరిగే గృహహింస వల్ల జరిగె నష్టలను చక్కగా వివరించారు. మానవత స్వచ్ఛంద సంస్థ అద్యక్షులు గోగికార్ రవిందర్. సామాజంలో అల్కహాలు, గృహహింస ఇలాంటివాటివల్ల కుటుంబాలు ఎన్నో ఇబంధులు పడుతున్నయన్నారు. ప్రోగ్రాం కౌన్సిలర్ ఎం.ఎస్ రత్న శ్రీ, పోగ్రాం అసిస్టెంట్ కోఆర్డినేటర్, కలకోట్ల చిరంజీవి, మౌనిక లు పిస్ మెకర్లు, రవిందర్, అనిల్, రాగి విజయ్ మరియు స్థానికులు. పడాల. కృష్ణమూర్తి, పిట్టా రాజేంద్ర ప్రసాద్ బ్రహ్మచారి, సాంబయ్య సమ్మయ్య, అయిలయ్య, యాకయ్య, శివ రాజు, సాంబశివుడు, యాదగిరి, సతీష్ పాల్గున్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

ఉపాధి కూలీలు వంద రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో దాసరి సంజీవయ్య తెలిపారు. ఉపాధి కూలీలు చేస్తున్న పనులను శనివారం పరిశీలించారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందున పని ప్రదేశంలో పనులు చేసేటప్పుడు కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఉన్నారు.

# ఆస్తి పన్ను వసూళ్ళు ముమ్మరం

**మిర్యాలగూడ మార్చి 22 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఒక వైపు అధికారులు ఆస్తి పన్నులు చెల్లించని వారి ఆస్తులకు సీలు వేస్తుండగా మరో వైపు సీలు వరకు ఎందుకు పోవాలని పన్నులు చెల్లిస్తున్నారు. రూ. 1,22,012లు బకాయి ఉన్న ఎం. సోమమ్మకు రెడ్ నోటీసు, రాచురి విజయలక్ష్మి రూ. 1,31,300లు బకాయి ఉండటంతో రెడ్ నోటీసు, టివిన్జిఓస్ షాపులు రూ. 4,26,624లు బకాయి ఉండగా రెడ్ నోటిస్ అందజేశారు. అదేవిదంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనం రూ. 98,702లు ఆస్తి పన్ను బకాయి చెల్లెస్తూ కమీషనర్ ఎండి. యూసుఫ్ కు అందజేశారు. రెడ్డి కాలనీలో న్యూ మూన్ స్కూల్ రూ. 2,37,344లు చెక్కు అందజేశారు. ఎం. పాండురంగాచారి రూ. 1,33,770లు చెల్లించారు. టీజీ ఎస్పీడిసిఎల్ డివిజన్ కార్యాలయ బకాయి చెల్లించాలని ననోటిస్ అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులు అప్రజాస్వామీకం

## ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్




**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్రంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి నుండి ఎట్లాంటి కార్యక్రమం పిలుపులేకున్నా ఏఐఎస్ఎఫ్ నాయకులను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేయడం అప్రజస్వామికం అని ఈ అరెస్టును ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నది.ఏలాంటి పిలుపులు కార్యక్రమాలు లేనప్పుడు సమాచార లోపంతో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్, చేర్యాల మండల కార్యదర్శి ఎస్కే యాసిన్, జిల్లా నాయకులు గిరిక అభినయ్ లను అక్రమ అరెస్టులు చేయడం చాలా దుర్మార్గం అని దీనివల్ల వ్యక్తుల వ్యక్తిగత పనులు, సంఘ కార్యక్రమాలు, అడ్డుకున్నట్లే అవుతుందని ఇది ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంగనేనని ప్రభుత్వానికి భయంతో విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం సబబు కాదని భవిష్యత్తులో ఇలా జరగకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి ప్రైవేట్ ,కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తుందని శ్రీ చైతన్య నారాయణ వెలాసిటీ విద్యాసంస్థలకు ఎలాంటి అనుమతులు లేకుండా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పట్టించుకోవడంలేదని ఇలాంటి చర్యలను ప్రశ్నిస్తున్నందుకే ఏఐఎస్ఎఫ్ నాయకులను రాష్ట్రవ్యాప్తంగా అరెస్టులు చేస్తుందని అన్నారు. ఇదేవిధంగా అరెస్టులపర్వం కొనసాగిస్తే గత ప్రభుత్వానికి ఏ గది పట్టిందో భవిష్యత్తులో మీకు అదే గతి పడుతుందని హెచ్చరించారు. విద్యారంగ సమస్యల పరిష్కరించి విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని. అరెస్టు చేసిన నాయకులను బెషరతుగా విడుదల చేయాలని ఒక ప్రకటనలో ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి

**టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**పవిత్రమైన రంజాన్ మాసంలో ఇచ్చే ఇఫ్తార్ విందులు**

మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రంజాన్ మాసంలో నెల అంతా ఎంతో నిష్ఠతతో కఠినమైన ఉపవాసం తో ప్రార్థనలు చేస్తారని తెలిపారు. కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుండి కూరగాయల మార్కెట్ నందు ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఇస్తున్నారని అభినందనలు తెలిపారు. రంజాన్ పండుగను కులమతాలకు అతీతంగా సోదరభావంతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఉంద్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్.ఊర రామమూర్తి యాదవ్, పి.సి.సి.అధికార ప్రతినిధి ధారావత్ వెంకన్న నాయక్ , ఏజిపి షఫీ ఉల్లా, మాజీ కౌన్సిలర్ లు తండు శ్రీనివాస్ గౌడ్, జ్యోతి కరుణాకర్,వల్దాస్ దేవెందర్, నేరెళ్ల మధు గౌడ్,పిల్లల రమేష్ నాయుడు, ఫారూఖ్, సాజిద్ ఖాన్, యాట వెంకన్న, దండ అరవింద్ రెడ్డి, గాయం కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట ఎమ్మార్వో ఆఫీస్ ఆకస్మిక తనిఖీ

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

యాదగిరి గుట్ట : నాయబ్ తాహశీల్దార్ మరియు సిబ్బందితో కలెక్టర్ హనుమంతు రావు సమీక్ష నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.ధర ణి పై సమావేశం నిర్వహించి ధరణిలో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమ య పాలన పాటించని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తాసిల్దార్ కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కోర్ట్ రిజిస్టర్ ని పరిశీలించి కుల ధ్రువీకరణ మరియు ఇతర సేవలను వెంటనే పరిష్కరించాలి అని అన్నారు.కళ్యాణ లక్ష్మి మరియు షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలి అని అన్నారు.మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలి అని సూచించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA





# డ్రెస్ మార్చుకుంటుంటే అనుమతి లేకుండా వచ్చి డోర్ తీసాడు..

టాలీవుడ్‌లో ఒక్క సినిమాతోనే సంచలనం రేపిన హీరోయిన్స్ చాలా మందే ఉన్నారు. వారిలో షాలిని పాండే ఒకరు. అర్జున్ రెడ్డి సినిమాతో ఒక్కసారిగా హైలైట్ అయిన షాలిని పాండే ఆ తర్వాత మళ్లీ అలాంటి హిట్ అందుకోలేదు. అర్జున్ రెడ్డి సినిమాలో అటు హీరో విజయ్ దేవరకొండ ఇటు షాలిని పాండే ఇద్దరు కూడా కావల్సినంత కంటెంట్ ఇచ్చారు. అప్పటికీ షాలిని పాండే తెలుగు ఆడియెన్స్ కి అంతగా పరిచయం లేదు. కాని అర్జున్ రెడ్డిలో ప్రీతి అనే పాత్రతో మాత్రం అందరిని ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత షాలిని పాండే పలు సినిమాలలో నటించిన కూడా ఒక్క మూవీ కూడా పెద్ద విజయం సాధించలేకపోయింది.



# నితిన్ ఎల్లమ్మ నుంచి తప్పుకున్న సాయిపల్లవి?..

'బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్నారు దర్శకుడు వేణు యెల్దండి. ఆయన తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ'ను తెరకెక్కించబోతున్నారు. నితిన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి దిల్ రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్యంలో గ్రామదేవతల చుట్టూ తిరిగే సోషల్‌డ్రామా ఇదని సమాచారం. ఈ సినిమాలో కథానాయికగా సాయిపల్లవి నటించనున్నట్లు వార్తలొచ్చాయి. కథలోని కొత్తదనం, భావోద్వేగాలు నచ్చడంతో ఆమె ఈ సినిమాకు వెంటనే అంగీకరించిందని కథనాలొచ్చాయి. తాజా సమాచారం ప్రకారం సాయిపల్లవి ఈ సినిమా నుంచి తప్పుకున్నట్లు తెలిసింది.



# 'స్పిరిట్'కథ ఇదేనా?

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందనున్న 'స్పిరిట్' చిత్రం మే నెలలో పట్టాలెక్కనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇంకా సెట్స్ మీదకు వెళ్లకముందే ఈ సినిమా అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఇందులో ప్రభాస్ వృత్తి పట్ల నిబద్ధత, నిజాయితీ కలిగిన పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. తెలుగు తెరపై ఇప్పటివరకు రానటువంటి పవర్‌ఫుల్ న్యూఏజ్ కాప్ స్టోరీ ఇదని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా పలు ఇంటర్వ్యూలో చెప్పారు. తాజాగా ఈ సినిమా కథాంశం గురించి సోషల్‌మీడియాలో విస్తృతంగా వార్తలొస్తున్నాయి.



# అదే టైటిల్ ఖరారు?

రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఓ విలేజ్ స్పోర్ట్స్ డ్రామా చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. జాన్వీ కపూర్ కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమాకు 'పెద్ది' అనే టైటిల్ గత కొంతకాలంగా ప్రచారంలో ఉంది. తాజా సమాచారం ప్రకారం మేకర్స్ ఇదే టైటిల్‌ను ఖరారు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ నెల 27న రామ్‌చరణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సినిమా టైటిల్ ప్రకటన, టీజర్ రిలీజ్ ఉంటాయని సమాచారం. అయితే ఈ విషయంపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాకు ఏ.ఆర్.రెహమాన్ సంగీతాన్నందిస్తున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నాయి. 'గేమ్ ఛేంజర్'కు ఆశించిన స్థాయిలో ఆదరణ దక్కకపోవడంతో రామ్‌చరణ్ అభిమానులు ఈ స్పోర్ట్స్ డ్రామాపై భారీ అంచనాల్ని పెట్టుకున్నారు.



# తొలిప్రేమ జ్ఞాపకాల్లో..

ప్రదీప్ మాచిరాజు హీరోగా నటిస్తున్న చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. నితిన్-భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. దీపికా పిల్లి కథానాయిక. ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకురానుంది. మాంక్స్ అండ్ మంకీస్ సంస్థ నిర్మిస్తున్నది. గురువారం ఈ సినిమాలోని 'మొదటి చినుకు..' అనే మూడో పాటను విడుదల చేశారు. రథన్ స్వరపరచిన ఈ పాటను చంద్రబోస్ రచించారు. గ్రామీణ నేపథ్యంలో చిత్రీకరించిన ఈ పాట తొలి ప్రేమలోని జ్ఞాపకాలను ఆవిష్కరిస్తూ సాగింది. సిధ్‌శ్రీరామ్ గాత్రం హైలైట్‌గా నిలిచింది. మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇదని చిత్ర బృందం పేర్కొంది. వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను, మురళీధర్ గౌడ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రథన్, కథ, మాటలు: సందీప్ బొల్లా, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: నితిన్-భరత్.

# లైంగిక దాడి కేసులో పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్

## హుజూర్ నగర్ సిఐ జి.చరమందరాజు



**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో మార్చి 18న మహిళ పై జరిగిన అత్యాచారం, కిడ్నాప్, గాయపర్చిన, వేదించిన, నిర్భందించిన కేసులో తప్పించుకొని తిరుగుచున్న మూడో వ్యక్తి అయినటువంటి %ూ%-2 లచ్చిమాళ్ల హరీష్ ను శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించరు.హుజూర్ నగర్ సీఐ జి.చరమంద రాజు తెలిపిన వివరాల ప్రకారం మార్చి 18 న మధ్యాహ్నం సమయంలో బాదితురాలు నేరస్తురాలైన రోజా ఇంటి వద్దకు రాగా, నేరస్తులైన ప్రమోద్ కుమార్, హరీష్, రోజా ముగ్గురు బాదితురాలిని బలవంతంగా కారులో ఎక్కించుకొని రిజిస్ట్రేషన్ ఆఫీస్ వెనుక గల నిర్మానుష ప్రాంతానికి తీసుకెళ్లి,ప్రమోద్ కుమార్, హరీష్ లు బాదితురాలిని శారీరకంగా కలవమని లేకపోతే వారి వద్ద ఉన్న ఫోటోలు,వీడియోలు బయటపెడతామని బెదిరించగా అందుకు బాదితురాలు నిరాకరించడంతో రోజా,ప్రమోద్ కుమార్, హరీష్ ముగ్గురు ఆమెను కర్రలతో కొట్టి, ఆమె బట్టలను చించి, వారికి సహకరించకపోతే చంపుతామని బెదిరించిన కేసులో శుక్రవారం నూకతొట్టి ప్రమోద్ కుమార్,రోజా ను అరెస్టు చేయగా, తప్పించుకొని తిరుగుచున్న లచిమల్ల హరీష్ ను శనివారం మధ్యాహ్న సమయం లో అతను ఇంటి వద్ద ఉండగా పట్టుబడి చేసి విచారించగా నేరం ఒప్పుకున్నందున అతన్ని అరెస్టు చేసి అతని నుండి ఒక సెల్ ఫోన్ ను సీజ్ చేసి కోర్ట్ నందు ప్రవేశపెట్టనైనది. ఈ సంఘటన కేవలం నేరస్తుల వ్యక్తిగతంగా చేసిన సంఘటన ఈ విషయంలో ఎవరైనా నేరస్తుల పాత ఫోటోలు, వీడియోలు ఆదారం చేసుకొని గౌరవ ప్రదమైన హెూదాలో ఉన్న వ్యక్తులకు ఆపాదించి సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టినట్లైతే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ చరమందరాజు అన్నారు.

# కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు

## న్యాయవాది జుట్టుకొండ సంధ్య

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**



హుజూర్ నగర్ పట్టణానికి చెందిన న్యాయవాది జుట్టుకొండ సంధ్య ఆల్ ఇండియా బార్ అసోసియేషన్-%శ×శ% ఆధ్వర్యంలో నిర్వహించిన అర్హత పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాదులో రెండు నెలల క్రితం పరీక్ష నిర్వహించగా శుక్రవారం ఫలితాలు ప్రకటించారు.ఈ పరీక్ష ఫలితాల్లో అర్హత సాధించడంతో భారతదేశంలోని ఏ కోర్టులోనైనా న్యాయవాదిగా వాదించే అవకాశం. మొదటిసారి అర్హత సాధించడంతో తోటి న్యాయవాదులు సంధ్యను అభినందించారు.జాతీయస్థాయిలో వివిధ కోర్టులో న్యాయవాదిగా రాణించేందుకు ఈ పరీక్ష రాసినట్లు సంధ్య తెలిపారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు నేటి పోటీ ప్రపంచంలో అభివృద్ధి లోకి రావాలంటే విద్య చాలా అవసరం అని విద్యతోటే గౌరవం అన్ని లభిస్తాయని అన్నారు జుట్టు కొండ సంధ్య మాస్టర్ ఆఫ్ బిజినెస్ అప్లికేషన్స్ కూడా పూర్తి చేసి న్యాయవాద వృత్తి మీద ఉన్న మక్కువతో న్యాయవాద విద్యను పూర్తి చేసి న్యాయవాదిగా హుజూర్ నగర్ కోర్టులో ప్రాక్టీస్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని పేద ప్రజలకు సత్వరమైన న్యాయాన్ని అందించడానికి కృషి చేస్తా అని తెలియజేశారు అంతేకాక నేటియువత అంతా మంచి చదువులు చదివలి అని చదువుతూనే ఏదైనా సాధించాలి అని అన్నారు.

# విద్యారంగానికి అన్యాయం చేస్తున్న ప్రభుత్వం



**డిండి / అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అన్యాయం చేస్తుందని డిండి మండల బిఆర్ ఎస్ వి అధ్యక్షులు గుర్రం సురేష్ అన్నారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శనివారం విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టులు చేయడం అన్యాయమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అన్యాయంగా అక్రమంగా పోలీసులచే ముందస్తు అరెస్టు చేయించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అలాగే నిరుద్యోగులకు ఇచ్చినటువంటి జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నీటి ఆవశ్యకతపై అవగాహణ కార్యక్రమం..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి: వరల్డ్ వాటర్ డే సందర్భంగా కొండాపూర్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో నీరు పొదుపు, ఇంకుడుగుంతలు అవసరం, నీటిని వృధా, తగ్గించడం,రాబోవు రోజులలో నీటి కష్టాలు ఎలా ఎదుర్కోవాలనే అంశం పై వాటర్ వర్క్స్ సిబ్బంది అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీ ఎం. రాజేష్, డి జీ ఎం శరత్ రెడ్డి, కొండాపూర్ డివిజన్ మేనేజర్ సందీప్, డోయేన్స్ మేనేజర్ విక్రమ్ రెడ్డి, ఏ, బి, సి, బ్లాక్ అసోసియేషన్ వారు కత్తుల శివకుమార్, జగన్మోహన్ రెడ్డి, ప్రసాద్ రావు. డాక్టర్ మల్లేష్ శ్రీరాంనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.




# నూతన ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు ఘనస్వాగతం







## వేలాది మందితో సాగిన భారీ ప్రదర్శన

## గజమాలతో సత్కారం

## మాజీ మంత్రి జానారెడ్డి







**మిర్యాలగూడ, మార్చి 22 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె. శంకర్ నాయక్ ఎమ్మెల్యే కోటా నుండీ ఎమ్మెల్సీగా ఎన్నికైన అనంతరం తొలి సారి మిర్యాలగూడ పట్టణానికి శనివారం రాత్రి సుమారు 7 గంటలకు వై జంక్షన్ వద్దకు నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వెంట చేరుకోగా వేలాది మంది ప్రజలు, గిరిజనులు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. వారు ఓపెన్ టాప్ వాహనంలో భారీ ప్రదర్శన బాణాసంచా కాలుస్తూ 3 డిజెలపై నృత్యాలు చేస్తూ రాంచంద్రగూడెం, బంగారుగడ్డ, సీతారాంపురం, రాజీవ్ చౌక్, ఆర్టీసీ బస్టాండ్, తెలంగాణ చౌరస్తా గుండా విద్యుత్ దీపాలతో అలంకరించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. ప్రదర్శన చివర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దిరావత్ స్కైలాబ్ నాయక్, చిలుకూరి బాలు, నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, పొదిల వెంకన్న యాదవ్, జానీ,ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, మోయిజ్, అబ్దుల్లా, అజహరుద్దీన్, ఉట్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గోదాల జానకిరామ్ రెడ్డి, సికిందర్, కోల శ్రీనివాస్, రవితేజ, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ నాయక్, బాలాజీ నాయక్ వెంకన్న నాయక్ పాల్గొన్నారు.

# హైద్రాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్ ప్రమోషన్ సంగతేంటి?

## అలాంటి వారు చేస్తే..మేమంతా నమ్ముతాం కదా

## అయినా బెట్టింగ్ యాప్‌లో పాల్గొనడం తప్పే

## తప్పు తెలుసుకుని యాడ్ డబ్బులు కూడా ఇచ్చేశా

## అనన్య నాగళ్ల వెల్లడి

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**

బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న క్రమంలో..ఈ విషయంలో తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటులు రానా దగ్గుబాటితో పాటు- ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, శోభా శెట్టి తదితర నటు-లపై కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్‌లు చట్టవిరుద్ధంగా నడుస్తుండటంతో వీటిని ప్రమోట్ చేయడం వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ యాప్‌లలో పాల్గొనడం వల్ల ఆర్థిక నష్టంతో పాటు మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫొటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ హైదరాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకొచ్చింది.మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. 'దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ.1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో గ్రహించలేకపోయాను. తర్వాత వాళ్లు ఇచ్చిన డబ్బును కూడా వెనక్కి ఇచ్చేశాను అంటూ అనన్య చెప్పుకొచ్చింది.

# నెలరోజులైనా మృతుల వెలికితీత ఏదీ

## ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై హరీష్ వ్యాఖ్య

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కార్మికులు చిక్కుకుపోయి నెల రోజులు గడుస్తున్నా వారు ఏమయ్యారో ఇప్పటికీ తెలియని పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కార్మికుడి మృతదేహాన్ని వెలికి తీయడం తప్ప మిగిలిన ఏడుగురి జాడ గుర్తించలేకపోయారని విమర్శించారు. పొట్ట కూటి కోసం వచ్చి ప్రమాదంలో చిక్కుకున్న వారిని తలుచుకుంటే గుండె తరుక్కుపోతోందన్నారు. వెలికితీతలో ఎందుకింత జాప్యం జరుగుతోంది. దీనిలో ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని అన్నారు. ఈ ప్రమాదానికి, బాధిత కుటుంబాలు అనుభవిస్తున్న తీవ్ర వేదనకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి. సొరంగంలో చిక్కుకుపోయిన మిగతా కార్మికుల పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బాధితులు ప్రశ్నిస్తున్నారు. మంత్రులు చెప్పిన గడువు కూడా తీరింది. కానీ, సహాయక చర్యల్లో చెప్పుకోదగ్గ పురోగతి మాత్రం సాధించలేకపోయారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ స్పందించాలి. వారి జాడ గుర్తించాలి. నెల రోజులుగా ఎస్ఎల్‌బీసీ వద్ద ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై పూర్తి వివరాలు వెల్లడించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

## కేంద్ర పథకాలు, నిధులపై ఆరా

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై సంబంధిత అధికారులతో సీఎం చర్చించారు. కేంద్ర పథకాలు, దిల్లీ నుంచి రావాల్సిన నిధులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు వెంటనే వచ్చేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. సకాలంలో నిధులు విడుదలయ్యేలా చూడాలన్నారు. కేంద్ర పథకాలకు సంబంధించి 5 శాఖల నుంచి నిధులు రావాల్సి ఉందని ఈ సందర్భంగా అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవాలన్నారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ఐదు లక్షల ఎల్‌ఓసి అందజేత



వార్త 6లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 23 మార్చి 2025 పేజీలు : 8


# ధరణి పెండింగ్‌లను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లాలో ఇసుక విధానం కఠినంగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ధరణి పెండింగ్ లను వారంలోపల పూర్తి చేయాలని జిల్లాలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లాలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని ఆర్డీఓ లు, తహసీల్దార్ లు, రెవిన్యూ అధికారులతో ధరణి సమస్యలపై సమావేశం నిర్వహించారు.

వార్త 2లో





## రవాణా శాఖ అధికారుల తనిఖీలు పలు వాహనాలు సీజ్...!

వార్త 8లో




## యువతకు స్ఫూర్తి... డాక్టర్ ముస్తాక్ అహ్మద్

వార్త 8లో

## ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి.

దుబ్బాక అక్షిత ప్రతినిధి:

వడగళ్ల వర్ష బీభత్సానికి రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లోని రైతులకు భారీ నష్టం జరిగిందని మాజీ జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి అన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షాలు కురవడంతో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. తక్షణ వ్యవసాయ శాఖ అధికారులు ఎంత పంట నష్టం జరిగిందో అంచన వేసి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ను కాపాడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



## ఫ్లై ఓవర్లను వెంటనే నిర్మించాలంటూ సీపీఎం పాదయాత్ర

రోడ్డు ప్రమాదాలు అరికట్టాలి

మృతులు, బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి




వార్త 8లో



## సీపీఐ శత జయంతి వారోత్సవాలను జయప్రదం చేయండి

వార్త 8లో

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం అదరహో

## -చిన్నారుల నృత్యాలతో హోరెత్తిన వార్షికోత్సవ సంబురం

## -హాజరైన టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు డీఈవో సోమశేఖర్ శర్మ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**







స్మార్ట్ కిడ్జ్ పాఠశాల 13వ వార్షికోత్సవం శనివారం పాఠశాల మైదానంలో సంబురంగా జరిగింది. డిజిటల్ లైట్ల వెలుగులతో భారీ సెట్టింగ్ తో ఏర్పాటు చేసిన పాఠశాల వార్షికోత్సవ వేదిక పై స్వాగత నృత్యాలతో విద్యార్థులు అతిథులకు ఘన స్వాగతం పలికారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో తొలుత రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మువ్వా విజయబాబు జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు ట్రస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్ష ఉపన్యాసంలో మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తో చదువుల్లో అగ్రభాగాన నిలుపుతూ సైన్స్ ఎక్స్పో క్రీడా సాంస్కృతిక నేషనల్ ఒలంపియాడ్స్ మహనీయుల పర్వదినాల నిర్వహణ తదితర అన్ని అంశాలలో అగ్రభాగాన నిలిచేలా నిత్యం ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిధి రాష్ట్ర పరిశ్రమల శాఖ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మువ్వా విజయబాబు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో విద్యార్థులను ఉన్నతంగా అభివృద్ధి అయ్యేలా తీర్చిదిద్దడానికి పాఠశాల నిర్వహిస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విద్యార్థుల మనోభావాల ప్రకారం విద్యను అందించడం ద్వారా వారిలో చురుకుదనం పెరిగి ఉత్తమంగా రాణించగలుగుతారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మార్కుల కోసం కాకుండా జ్ఞాన సముపార్జన కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు నైపుణ్యాలను వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఆల్రౌండర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి తల్లిదండ్రులకు గౌరవం పెంచే విధంగా ఎదగాలని కోరారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న కృషి అభినందనీయమని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సభలో ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో నేషనల్ ఒలంపియాడ్స్ వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిధులు బహుమతి ప్రధానం చేశారు. యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పట్టాలను అతిథులు అందించారు. సభా అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జానపద గిరిజన సాంప్రదాయ సిని నృత్యాలు లఘు నాటికలు అందరినీ ఉర్రూతలూగించాయి.

పాఠశాల 13వ వార్షికోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు పర్యవేక్షించారు.

# మృతుడి చిత్రపటానికి నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి అక్షిత ప్రతినిధి

తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ తండ్రి సుంచు రాములు గత కొద్ది రోజుల క్రితం ఆనారోగ్యంతో మరణించగా శనివారం రోజు వారి దశదిన కర్మ సంస్కరణ సభలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా సమ్మయ్య వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ మండల సీనియర్ నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య మండల పార్టీ నాయకులు మాందాటి సుదర్శన్ రెడ్డి యువజన నాయకులు సత్తూరి నాగరాజు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ధరణి పెండింగ్‌లను త్వరగా పూర్తి చేయాలి.

## జిల్లాలో ఇసుక విధానం కఠినంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

ధరణి పెండింగ్ లను వారంలోపల పూర్తి చేయాలని జిల్లాలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లాలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని ఆర్డీఓ లు, తహసీల్దార్ లు, రెవిన్యూ అధికారులతో ధరణి సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి నందు ప్రతిరోజుతహసీల్దార్లుసమయంలోపలనే లాగిన్ అవ్వాలని,గిఫ్ట్ రిజిస్ట్రేషన్స్ పై ఏమైనా పిర్యాదులు వస్తే అదేరోజు ఆ రిజిస్ట్రేషన్ కి సంబందించిన వివరాలు ఈ- సెక్షన్, కలెక్టరేట్ ఎ సెక్షన్ కి పంపించాలని ఆదేశించారు. మీ సేవ కేంద్రాలను తనిఖీ లు చేయాలని సూచించారు. కోర్ట్ కేసు లకి, లోకాయుక్త లకి సంబందించి మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి చర్చిస్తూ కౌంటర్ కాఫీ,అకనాలెడ్జిమెంట్ అలాగే చివరి ఆర్డర్ కాఫీ ప్రతిది తహసీల్దార్ కార్యాలయంలో ఉంచాలని అలాగే ఒక కాఫీ కలెక్టరేట్ కి పంపించాలనిఅన్నారు. సంవత్సరం వారీగా పహాణి రికార్డులు స్కాన్ చేసేటప్పుడు గ్రామాలవారీగా ఎన్ని పేజీ లు స్కాన్,చేసారోతెలియపర్చాలని అన్నారు. ప్రభుత్వ భూములకి సంబంధించి ప్రతి ఇంచు కబ్జాలకి గురి కాకుండా కాపాడాల్చిన భాద్యత రెవిన్యూ అధికారులదేనని అన్నారు. ప్రభత్వభూములు అలాగే పట్టా భూములు సేకరించి సోషల్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కి కేటాయించిన భూముల వివరాల పంచనామాలలో హద్దులు, విస్తీర్ణం తో కూడిన వివరాలు గ్రామాల వారీగా తహసీల్దార్ కార్యాలయంలో ఉండాలని తెలిపారు. భూధాన్ భూముల వివరాలు రిజిస్టర్ ని పరిశీలించి భూధాన్ బోర్డు ద్వారా సర్టిపికెట్ ఇచ్చారో లేదో పరిశీలించి ధరణి నందు నిషేధిత జాబితాలో ఉందా లేదో పరిశీలించాలి. ఇరిగేషన్, జాతీయ రహదార్లు కొరకు సేకరించిన భూముల వివరాలను ధరణిలో అప్డేట్ చేయాలని తెలిపారు. 21 కాలమ్స్ ఇన్వెంటరీ ల్యాండ్ రికార్డులలో సీలింగ్ భూముల వివరాలు, అటవీ భూముల వివరాలు, అసైన్మెంట్, ఇనాం భూముల వివరాలు గ్రామాల వారీగా బృందాలు ఏర్పాటు చేసుకొని గ్రామాలవారీగాపరిశీలించాలని తెలిపారు. ఆర్ ఎస్ ఆర్ లో ఎక్కువ/ తక్కువ ఉన్న సర్వే నెంబర్లు ను గ్రామాల వారీగా గుర్తించి అక్రమంగా ధరణిలో నమోదు అయినా వ్యక్తులను గుర్తించి తొలగించాలని అన్నారు. వాల్టా చట్టం ప్రకారం కొత్త బోర్ వెల్స్ కి అనుమతి కొరకు తహసీల్దార్ లకి లాగిన్లు ఇచ్చామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న జిల్లాలో స్థాయి, రాష్ట్ర స్థాయి గ్రీవెన్స్ ధరఖాస్తులు,మీ సేవ ధరఖాస్తులు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న 2 బి హెచ్ కే ఇండ్లకు పూర్తి చేయుటకు ప్రతిపాదనలు పంపాలని సూచించారుప్రభుత్వం ఇసుక విధానం నందు చాలా కఠినంగా ఉంది కాబట్టి ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరకు లబ్ధిదారులు ఆన్లైన్ లో బుక్ చేసుకుంటే సరఫరా చేయాలని అలాగే ప్రభుత్వ పనులకి, సి సి రోడ్లకి టాక్స్ చెల్లిస్తే సరఫరా చేయాలని తెలిపారు. సీజ్ చేసిన వాహనాలకి సంబందించిన వివరాలను కలెక్టర్ సెక్షన్ కి పంపిన తదుపరి అనుమతి ఇచ్చిన తర్వాతనే వదలాలని మొదటి సారి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే 5000 ఫైన్ తో పాటు 1 లక్ష రూపాయలు బైండఔట్ చేయాలని రెండోసారి అక్రమ ఇసుక రవాణాలో దొరికితే 15000 ఫైన్ విధించాలని తెలిపారు. ప్రతి తహసీల్దార్ కార్యాలయం నుండి అలాగే డివిజనల్ కార్యాలయం నుండి ఇద్దరు జూనియర్ అసిస్టెంట్స్ ని మీసేవ టెక్నీకల్ ట్రైనింగ్ కొరకు పంపించాలని అలాగే ప్రమోషన్స్, ఇంక్రిమెంట్ వివరాలు పంపించాలని తెలిపారు. ఎస్ సి, ఎ స్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలని, సివిల్స్ రైట్స్ డే ఎక్కువ మొత్తంలో జనాభ హాజరు అయ్యేలా చూడాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించెటప్పుడు ప్రతినిధులకి అనేక్షర్స్ ఇవ్వాలని, ఫారం-6,7,8 పరిష్కరించేటప్పుడు దరఖాస్తుల అకనాలెడ్జ్ మెంట్ వివరాలను అలాగే స్పీడ్ పోస్ట్ వివరాలను కార్యాలయంలో ఉంచాలని ఎన్నికల కమిషన్ వారు ఆకస్మిక తనిఖీలు చేపట్టే అవకాశం ఉందని అన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగాలి...!

## రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు...!!

## ట్రాకింగ్ సిస్టం ఉండాలి...!!!

## సన్నాహక సమావేశంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



రబీ సీజన్ 2024. 25కి సంబందించి ధాన్యం కొనుగోలు పైన శనివారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో వివిధ శాఖలకు చెందిన అధికారులతో, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2024.25 సంవత్సరం కి సంబందించి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.రైతులు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. గతం లో ఎలాంటి ఇబ్బందులు రాలేదని.. ఈసారి కూడా అలాగే సాఫీగా ధాన్యం కొనుగోలు జరగాలన్నారు. జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.మొత్తం 3,75,453 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేయగా, అందులో 2,35,954 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందులో 62013 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, దొడ్డు రకం 1,73,941 మెట్రిక్ టన్నులు సేకరించాలని అంచనా వేశామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసారి జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 119 కేంద్రాలు, దొడ్డు ధాన్యం సేకరణకు 181 కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో 134కేంద్రాలు, ఐకెపి 164, డీసీఎంఎస్ ద్వారా 2, మొత్తం 300కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్నిమౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంట విక్రయ విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.ధాన్యం కేంద్రాలకు వచ్చినప్పటి నుండి కొనుగోలు ప్రక్రియ అయిపోయి మిల్లులకి పోయేంత వరకు ప్రతి కొనుగోలు నిర్వాహకులు ట్రాకింగ్ సిస్టం ను మెయింటైన్ చేయాలన్నారు.

సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒకే దగ్గర కాకుండా కాస్త దూరం లో పెట్టుకొని ధాన్యం కలవకుండా చూడాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తగిన నీడ, నీటి వసతి కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే టాబ్ ఎంట్రీలు జరపాలని, తద్వారా వారికి త్వరితగతిన చెల్లింపులు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటవెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన




ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు.అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదవెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరపునఅవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. సిఎమ్ఆర్ గురించి కలెక్టర్ మాట్లాడుతూ... ఖరీఫ్ 2024.25 కి సంబందించి ప్రభుత్వంకి అప్పగించాలిసిన బియ్యన్ని త్వరగా ఇవ్వాలని మిల్లర్లకు సూచించారు. ఈ సమావేశం లో ఆర్డీఓ గోపిరామ్, డి ఆర్డీ ఓ వసంత, డి ఎమ.సివిల్ సప్లై హతీరామ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, కో ఆపరేటివ్ అధికారి రాజేందర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నరేందర్ జిల్లా లోని రైస్ మిల్లర్లు, డి. పి. ఎమ్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, మార్కుఫెడ్ డి ఎం, ఏ ఈ ఓ, గన్ని గోదాం ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.



# పేర్వాల నుండి నేరేడిగోమ్ము వరకు రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలి

## సిపిఎం నాయకులు నల్ల వెంకటయ్య

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**

పేరువాలా నుండి నేరేడుగోమ్మ వరకు రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం నేరేడుగోమ్ము మండల కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నల్ల వెంకటయ్య మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 2 నుండి ప్రారంభమైన స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న సర్వేల దృష్టికి వచ్చిన సమస్యలను శనివారం మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా మహిళలకు ఇస్తానన్న 2500 ఇవ్వాలని సాగులో ఉన్నటువంటి భూ నిర్వాసితులకు పట్టాలు అందించి భూములేని రైతులకు భూ హక్కు దారులుగా గుర్తించి రైతులను ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో మురికి కాలువలు,సిసి రోడ్లను నిర్మించి గ్రామపంచాయతీలను అభివృద్ధి చేయాలని అన్నారు.లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగటి నాగరాజు, నాయకులు బిజిలి లింగయ్య, బుడిగ వెంకటేష్,ఎడ్ల కాశయ్య,




ముత్యం మేడ వెంకటయ్య, మూడవత్ జామ్ము,గణపురం ల లక్ష్మయ్య,శంకరమ్మ,మంజుల, యశోద తదితరులు పాల్గొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ అండ్ టీమ్ ఆధ్వర్యంలో సంజయ్ జన్మదిన వేడుకలు..

మియాపూర్ అక్షిత ప్రతినిధి.. మియాపూర్ డివిజన్ టిఎన్ నగర్ కి చెందిన సంజయ్ పుట్టినరోజు సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మియాపూర్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ,బాల మురళి, వినోద్, రాజేష్, గంగాధర్, వంశీ, నితీష్, గోపాల్, గణేష్, హన్మంత్ పాండు, సిద్ధార్థ్ నర్సింగ్. సోపాన్ ,చింటు, తుకారాం, విజయ్, బబ్లూ, గజానాద్, గౌతమ్, రవి, విజయ్‌కుమార్, కమలాకర్, రాజేష్ కుమార్, సింహాచలం, నాగసాయి, అభిరామ్, సాయి, శివ,రతన్,అశోక్, గురువులు, బబ్లూ, అన్వేష్, చింటు, రాము, నాయక్, సునీల్, వినోద్ ,యువకులు భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# చెదిరిన బతుకుల్లో పదవుల పండుగ

**-రాష్ట్ర వ్యాప్తంగా 10,954 జీపీఓ పోస్టులు**

**-జీఓ నెంబరు 41 ద్వారా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**పూర్వ వీఆర్వోల కుటుంబాల్లో పెల్లుబుకుతున్న హర్షం**

**-ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం**

**-సీఎం రేవంత్, రెవెన్యూ మంత్రి శీనన్న కు కృతజ్ఞతలు తెలిపిన టీవీఅహర్ ఓ డబ్ల్యూ ఏ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు**

**-టీ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



గత ప్రభుత్వ హయాంలో జీవో నెంబర్ 41 తో చిన్నా భిన్నమై చెట్టుకొకరు పుట్టకొకరుగా విసిరి వేయబడి ఆత్మాభిమానం చంపుకుని అవమాన భారంతో బతుకులు ఈడుస్తున్న పూర్వ వీఆర్వోల కుటుంబాల్లో వెలుగులు నింపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ జీవో నెంబర్ 41 ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10,954 గ్రామ పాలన ఆఫీసర్ పోస్టులను మంజూరు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం రెవిన్యూ వ్యవస్థలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికిందని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక గ్రామ పాలన ఆఫీసర్ను నియమించడం రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని రుజువు చేస్తుందని గరికె ఉపేంద్ర రావు స్పష్టం చేశారు. ఇందుకు గాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ సిసిఎల్ ఏ నవీన్ మిట్టల్ కి రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చి రెడ్డి కి గరికె ఉపేంద్ర రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో 10954 గ్రామ పాలన ఆఫీసర్స్ పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జీఓ ఎంఎస్ నెంబరు 41, తేదీ 22 -3 -2025 ద్వారా రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక అధికారి నియమిస్తూ హర్షించదగిన పరిణామంగా భావిస్తున్నామని గరికె ఉపేంద్రరావు అన్నారు. గత ప్రభుత్వ అసమర్థ విధానాలతో అశాస్త్రీయమైన పాలనతో ప్రభావాన్ని కోల్పోయిన రెవెన్యూ వ్యవస్థను పునర్ నిర్మాణం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం గా చరిత్రకు ఎక్కుతుందని గరికె ఉపేంద్ర రావు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖను బలోపేతం చేస్తూ 70 లక్షల మంది రైతుల భూ హక్కుల పరిరక్షణ కోసం 9 లక్షల 40 వేల మంది సన్న చిన్న కారు హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల రైతుల భూ పరిరక్షణ 18లక్షల మంది రైతుల స్వల్పకాలిక భూ సమస్యల పరిష్కారంతోపాటు ఆభాది గ్రామకంఠం భూములకు కూడా హక్కులు కల్పించుట సమగ్ర భూ సర్వే ద్వారా రెవెన్యూ రికార్డును ఆధునికరించుట తహసిల్దార్ రెవెన్యూ డివిజన్ అధికారి జాయింట్ కలెక్టర్ల కోర్టుల ఏర్పాటు జిల్లాకు ఒక



ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు రైతులకు ఉచిత న్యాయ సలహాదారుల ఏర్పాటు సమస్త గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాభివృద్ధిలో సంక్షేమ పథకాలు అమలులో ఎన్నికల విధులలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే అధికారులు రావడంతో గ్రామాలలో పటిష్టమైన రెవిన్యూ వ్యవస్థను నెలకొల్పినట్లు అవుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పరిపాలన సౌలభ్యం కలుగుతుందని గరికె ఉపేంద్ర రావు తెలిపారు. గత నిరంకుశ ప్రభుత్వ పాలనలో చెట్టుకు ఒకరు పుట్టకు ఒకరుగా చెల్లాచెదురు చేసిన డి గ్రేట్ చేయబడి అటానమస్ బాడీస్ లోకి నెట్టీ వేయబడిన సర్వీస్ రూల్స్ కోల్పోయి పే ప్రొటెక్షన్ కోల్పోయి పదోన్నతులు కోల్పోయి సమాజంలో అవమానాలు తట్టుకోలేక వందలాది మంది రకాల మరణం చెందిన పూర్వ వీఆర్వోల అస్తవ్యస్తమైన సర్వీస్ ను నేటి ప్రజా ప్రభుత్వం గమనించి 6000 మంది పూర్వ విఆర్ఓ వీఆర్ఏలను తిరిగి జీవో ఎంఎస్ నెంబర్ 41 ద్వారా అన్న నేడు తిరిగి గ్రామ పాలన ఆఫీసర్లుగా తీసుకుంటూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ కి రెవెన్యూ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లచ్చి రెడ్డికి డిప్యూటీ కలెక్టర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణకి టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రావుకి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గరిక ఉపేంద్రరావు వి లక్ష్మీ నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు.




# రబీ లె ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ సత్య శారద**

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లకు 206 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి 2024-25 ఎండాకాలం ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఖరీఫ్‌లో జిల్లాలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ప్రస్తుత అంచనా ప్రకారం రబీకి సంబంధిం 2 లక్షల 14 వేల 513 మెట్రిక్ టన్నుల సన్నరకం, 44 వేల 912 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం.. మొత్తం 2 లక్షల 59 వేల 425 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఉండాలని, కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్‌లో ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఏప్రిల్ మొదటి వారం నుంచి వరి కోతలు ప్రారంభమవుతాయని, కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చే షెడ్యూల్ పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పొరుగు రాష్ట్రాల నుంచి సన్న రకం వడ్లు రాకుండా చూడాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో




అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్, తేమ యంత్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వేయింగ్, తేమ యంత్రాల పనితీరును చెక్ చేసి సర్టిఫై చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 3 ఫేస్ విద్యుత్ ఉండాలని అన్నారు. అవసరమైన గన్ని సంచులు, అకాల వర్షాల నుంచి పంటను కాపాడేందుకు వీలుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్రాల వద్ద అవసరమైన మేరకు హమాలీలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో కౌసల్య దేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మారెటింగ్ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి నీరజ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల అక్రమ అరెస్టులు సరికాదు

## జిల్లా సహాయ కార్యదర్శి లకావత్ బాలాజీ

**చింతలపాలెం /మేళ్లచెరువు అక్షిత ప్రతినిధి**




సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో అసంఘటిత కార్మికుల ఇందిరా పార్క్ మహాధర్నా చేపట్టిన కార్మికుల అక్రమ అరెస్టులతో కార్మికులలో వ్యతిరేకతను రాష్ట్ర ప్రభుత్వం మూటగట్టుకున్నదని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి లకవత్ బాలాజీ నాయక్ అన్నారు. మేళ్లచెరువు పట్టణ ప్రధాన కూడలిలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు భవన నిర్మాణ,హమాలీ, ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్,బీడీ కార్మికులకు సామాజిక భద్రత చట్టం,వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాల అమలు, కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే మహా ధర్నాకు బయలుదేరిన కార్మికులను అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. వెల్ఫేర్ బోర్డు స్కీములను పెంచాలని,వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలని,పెండింగ్ లో ఉన్న క్లైములకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మిక అడ్డాలో మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని, 55 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికులకు 5000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి డి శ్రీను ,కోశాధికారి రాము , ఉపాధ్యక్షులు అసాం సాయిబు కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు వెంకన్న , మేస్త్రి రమేషు కే , శ్రీను ,వెంకటేశ్వర్లు జంగాల వీరయ్య , రాము గోపయ్య నాగయ్య , నరేందర్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

## ఎండిపోయిన వరి పంటలకు నష్టపరిహారంగా రైతాంగానికి 30000 ఇవ్వాలని

## సిపిఐ పార్టీ డిమాండ్

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

మోటకొండూరు : మండలంలోని కాటేపల్లి గ్రామ శాఖలో మోటకొండూరు మండల సమితి సమావేశం కామ్రేడ్ మచ్చ సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ... నిరంతరము పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కారం కొరకు పని చేసేది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజ వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలులో సిపిఐ పార్టీ పోరాటాలు,ఉద్యమాలు నిర్వహిస్తూనే పేద ప్రజల హక్కుల కొరకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రైతులు ఎక్కువగా వరి పంటలు వేయడం ద్వారా కరెంటు ప్రాబ్లం ద్వారా రైతాంగానికి నీరు అందక బోర్లలో నీరు లేక ఎండిపోతున్నాయని ఎండిపోయిన వరి పంటలను మండల స్థాయి అధికారుల ద్వారా పరిశీలన చేసి నష్టపరిహారం 30000 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ గ్రామ శాఖలలో పార్టీ నిర్మాణము ప్రజా సంఘాల నిర్మాణము ప్రజా సమస్యలపై ప్రజల హక్కుల కొరకు ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా చట్టాలను అమలుపరచడంలో సిపిఐ పార్టీ ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి గాదగాని మాణిక్యం, సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు పసుపుల నరసింహ, మంచాల రాధమ్మ, ఫైర్ల రామ్ రెడ్డి, శనిగరం భాగ్యమ్మ, బొంగు బిక్షం, నల్ల రాములు, యువజన సంగం నాయకులు బోలగాని అశోక్, బీరకాయల మధు, మచ్చ సూర్యనారాయణ, బుడిగం సుదర్శన, మంచాల పద్మ తదితరులు పాల్గొన్నారు.




# రైతు సమస్యల పరిష్కారమే ఎజెండా

**మిర్యాలగూడ, మార్చి 22 అక్షిత ప్రతినిధి :**



రైతుల సమస్యల పరిష్కారమే ఎజెండగా రైతు సంఘం మహాసభ జరుగుతుందని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23న దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి జిపి రెడ్డి గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 15వ మహాసభ జరుగుతుందని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన ఘన చరిత్ర ఆల్ ఇండియా కిసాన్ (ఏఐకెఎస్) ఉందన్నారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం తాకట్టు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం కోసం స్వామినాథన్ కమిషన్ సూచనలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ, ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మాజీ శాసనసభ్యులు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉజ్జని యాదగిరిరావు హాజరవుతారన్నారు.

# నీటి సంరక్షణకై ఉపాధి కూలీల ప్రతిజ్ఞ

**శాలిగౌరారం మార్చి 22 అక్షిత న్యూస్ :**

నీటిని సంరక్షించుకోవాలని, పొదుపుగా, పద్ధతి గా వాడుకోవాలని శాలిగౌరారం ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి ఉపాధి హామీ కూలీల చేత ప్రతిజ్ఞ చేయించారు. శనివారం అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా శాలిగౌరారం మండలం అడ్లూర్ గ్రామ శివారులో ఫీడర్ ఛానల్, ఫాంపాండ్ దగ్గర పని చేస్తున్న కూలీల చేత ఎంపీడీఓ జ్యోతి లక్ష్మి తో పాటు పంచాయితీ కార్యదర్శి చింత నరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత తదితరులు ప్రతిజ్ఞ చేశారు. ప్రాణ కోటి మనుగడకు నీరు ఎంతో ముఖ్యమని ప్రతి నీటి బొట్టు సద్వినియోగం చేసుకోవాలని, వృధా చేయవద్దని కోరారు.



# నేడు రామన్నపేటకు సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక...







## ప్రజా సమస్యల పరిష్కారంకై సిపిఎం ప్రజా చైతన్య పాదయత్ర

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య పాదయాత్రను ప్రారంభించడానికి ఈనెల 23న మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రానున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 23న ప్రారంభమవుతున్న ప్రజా చైతన్య పాదయాత్ర మండలంలోని 24 గ్రామాలలో ఆరు రోజులపాటు గ్రామ గ్రామం తిరుగుతూ 132 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి, ఆ పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకొని, వాటిని అధ్యయనం చేసి ఈనెల 28న తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తహసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేస్తామని వారు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మహమ్మద్ జహంగీర్, ఇతర నాయకులు హాజరుకానున్నారని వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రకు స్వాగతం పలికి పాదయాత్ర బృందం సభ్యులకు తమ సమస్యలను వివరించాలని వారు సూచించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



మండల కేంద్రానికి చెందిన కాస్రబోయిన సాయమ్మ, కాస్రబోయిన కొమురయ్యలు ఇటీవల మరణించగా శనివారం నాడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి చిత్రపటాలకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, సర్పంచ్ గారే నరసయ్య బాలరాజు బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మృతి...

## నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి... చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగరం గ్రామానికి చెందిన (మాజీ కారోబర్) కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జి. కనకయ్య అనారోగ్యంతో బాధపడుతూ... శనివారం మరణించగా విషయం తెలుసుకున్న బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకతచారి... మృతుడు కనకయ్య నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొడవటూర్ దేవస్థాన చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకెష్ కృష్ణన్, బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నీల రమేష్, నాయకులు ఇజ్జగిరి రాములు, చల్ల సురేందర్ రెడ్డి, అఖిల్ మాల, ఇజ్జగిరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన నిర్వహిస్తుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రైతులకు యువకులకు మహిళలకు లాభం చేకూరస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించెందుకు ఉతమిచ్చే దిశగా అన్ని రంగాల శ్రేయస్సు పరమవదిగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించడం అభినందనీయమని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా చేయడమనేది కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం కంటే విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో చూపారని ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ రిజర్వేషన్లను ఆమోదం తెలిపిన ఘనత సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు.

# రజకుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి

**కులవృత్తిని నమ్ముకొని పేదరికంలోని మగ్గుతున్న రజకులు...**

**అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదు...**

**ప్రభుత్వ బడ్జెట్లో రజకులకు ప్రాధాన్యత కల్పించాలి...**

**రజక సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము.**

**అక్షిత న్యూస్ అనంతగిరి**

రాష్ట్రంలో సుమారుగా ఐదు లక్షల కుటుంబాలు రజక వృత్తి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి ఆధారంగా బ్రతికే కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నాయిని, ప్రభుత్వం సంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను సవరణ చేసి రజకుల సంక్షేమానికి రూ:1000 కోట్లు కేటాయించాలను రజక సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 2025-06 సంవత్సర బడ్జెట్ లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ:200కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారు. ఉచిత విద్యుత్ పథకానికి రూ:150కోట్లు, సంక్షేమ మోడ్రన్ ధోబీఘాట్లు నిర్మాణానికి కేవలం రూ:50 కోట్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 4000 రజక సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని వాటన్నిటికీ రుణాల ఇవ్వాలని తెలిపారు. రజక వృత్తిదారులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవడానికి అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదని తెలంగాణ రజక వృత్తి దారుల కోరుకుంటున్నారు . మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ- ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ



ధోబిఘాట్లను, నూతన డ్రై క్లీనింగ్ లాండ్రీలను నెలకొల్పడానికి ప్రభుత్వం రూ:10 లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ ని పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వృత్తి పనిలోవృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని,సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలనని రాము కోరారు.

# ఆర్ధిక సాయం...

జనగామ, అక్షిత ప్రతినిధి:



జనగామ జిల్లా చిల్పూర్ మండలం శ్రీపతి పల్లి... గ్రామానికి చెందిన కొయ్యడ నరేష్ గౌడ్... రోజువారి వృత్తిలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం సుమారు 7:30 గంటలకు నిమిషాలకు తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కాలుజారి... కిందపడి ఆక్కడికక్కడే మరణించడం జరిగింది... జనగామ జిల్లా కేంద్రంలో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని... చేపట్టిన ఒక రోజు నిరాహార దీక్ష లో పాల్గొనడానికి వెళ్లిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాంగళ్యం ఫౌండేషన్ ఫౌండర్ డా: బత్తిని కీర్తి లతా గౌడ్ తెలంగాణ గౌడసంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్ ద్వారా విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి నివాళులర్పించి... అనాధలైన వారి భార్యా పిల్లలకు తక్షణ సాయంగా మాంగల్యం ఫౌండేషన్ 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు. చిన్నపిల్లలయిన వారి పిల్లలకు మాంగల్యం ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు... వారి కుటుంబానికి ప్రభుత్వంచే రావలసిన తక్షణ సహాయం 25 వేల రూపాయలు వెంటనే అందించాలని... అదేవిధంగా ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.., ఈ కార్యక్రమంలో బుర్ర బుచ్చయ్య గౌడ్, ముద్దగొని రామ్మోహన్ గౌడ్, బాల్నే వెంకట మల్లయ్య గౌడ్, దూడల సిద్ధయ్య గౌడ్, మెరుగు బాలరాజు గౌడ్, వనమైన వెంకటేష్ గౌడ్, బత్తిని అశోక్ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వీ నాయకులను ముందస్తు అరెస్టు



కొమురవెల్లి అక్షిత న్యూస్:

కొమురవెల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి ముందస్తుగా కొమురవెల్లి పోలీసు అధికారులు బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్, సార్ల నవీన్, మ్యాకల నిఖిల్ లను అరెస్టు చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య కోసం ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇచ్చారు అని తెలిపారు.

# యువత నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్ హబ్

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -యువతకు శిక్షణతో పాటు ఉపాధి అందించేలా కృషి

## -స్కిల్ హబ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

జిల్లాలోని యువత నైపుణ్యతను పెంచేందుకు స్కిల్ హబ్ ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రేవతి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ స్కిల్ హబ్ లో అందించాల్సిన శిక్షణకు విద్యార్థులు యువత ఎంపిక మార్గదర్శకాలను నిర్దేశించడం కోసం కమిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి ఇంటర్ తర్వాత ఆసక్తి చూపే పిల్లలకు ఆంగ్లంలో మాట్లాడటం కోడింగ్ లో బేసిక్స్ నేర్పించేందుకు వీలుగా స్కిల్ హబ్ లో కోడింగ్ ల్యాబ్ ఇంగ్లీష్ లెర్నింగ్ యాప్ లను ఏర్పాటు చేశామని అన్నారు. క్లాస్ 4 ఉద్యోగులు పారిశుద్ధ కార్మికుల పిల్లలకు ఉచితంగా కోర్సులు శిక్షణ అందించడం జరుగుతుందని ప్రతి విద్యార్థిపై 6 నుంచి 8 వేల వరకు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. కోర్సులలో శిక్షణ అందించడంతో పాటు సంబంధిత యువతకు ఉపాధి లభించేలా కూడా మన వంతు సహాయం అందిస్తామని అన్నారు. స్కిల్ హబ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకొనే విధంగా చూడాలని అన్నారు.

స్కిల్ హబ్ లో శిక్షణ అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా అందించగలిగితే విద్యార్థులకు మరింతగా ఉపయోగ పడుతుందని ఆ దిశగా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. సమ్మర్ హాలీడేస్ సందర్భంగా పిల్లలకు కూడా శిక్షణ అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. కోడింగ్ ట్యాలీ పైథాన్ మైక్రోసాఫ్ట్ ఆంగ్ల భాష కమ్యూనికేషన్ స్కిల్స్ లలో శిక్షణ అందిస్తూ విద్యార్థులకు సర్టిఫికేషన్ అందే దిశగా కోర్సుల రూపకల్పన జరగాలని అన్నారు. స్కిల్ సబ్ లో మంచి నైపుణ్యం గల సిబ్బందిని నియమించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ జెడ్పీ సిఇఓ దీక్షా రైనా కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బుల్లెట్ వాహనాల మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి వింత శబ్దం వచ్చే వాటిని అమర్చి రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 20 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ. 1,000 జరిమానా విధించారమని తెలిపారు. ఇప్పటికే సుమారు 300 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పాల్గొన్నారు.



## ఐదు లక్షల ఎల్ఓసి అందజేత

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

ఆలేరు మున్సిపల్ 12 వ వార్డులోని వడ్డేమాన్ కుమార్ భార్య అనారోగ్య రీత్యా నిమ్స్ హాస్పటల్ లో ట్రీట్ మెంట్ తీసుకుంటున్నందున చికిత్స నిమిత్తం వారి కుటుంబానికి ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 5,00000/- ఐదు లక్షల రూపాయల(ఎల్ ఓ సి) లెటర్ ఆఫ్ క్రెడిట్ అందజేశారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆలేరు మున్సిపల్ 12 వార్డు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రవాణా శాఖ అధికారుల తనిఖీలు పలు వాహనాలు సీజ్...!

### జిల్లా రవాణా అధికారి జివి శ్రీనివాస్ గౌడ్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం రోజున జనగామ జిల్లా పాలకుర్తి పట్టణంలో రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పలు వాహనాలను సీజ్ చేశారు. జిల్లా రవాణా అధికారి జీవి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... స్కూలు బస్సులు, మ్యాక్సీ క్యాబ్లు (తుఫాన్), గూడ్స్ క్యారేజ్ వాహనాలు సకాలంలో పన్నులు కట్టుకోవాలని సూచించారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని, స్కూల్ బస్సుల యాజమాన్యాలు బస్సులను విద్యార్థుల రవాణా కొరకు మాత్రమే వాడాలని, స్కూల్ బస్సులు విద్యార్థుల రవాణా కాకుండా వేరే కార్యక్రమాలకు వాడినట్లయితే వాహనాలను సీజ్ చేసి ప్రాసిక్యూట్ చేస్తామని హెచ్చరించారు.

## యువతకు స్ఫూర్తి... డాక్టర్ ముస్తాక్ అహ్మద్

### రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ

### హమీద్ షేక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రఖ్యాత చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ యువతకు స్ఫూర్తి ప్రదాత అని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కొనియాడారు. పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ ముందుకొచ్చారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో హమీద్ షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో మానవతా దృక్పథంతో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేసిన డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయమని హమీద్ షేక్ కొనియాడారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొవాలని, ప్రతీ ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాసర్, నసీర్, తదితరులు పాల్గొన్నారు.



# ఫ్లై ఓవర్లను వెంటనే నిర్మించాలంటూ సీపీఎం పాదయాత్ర





### రోడ్డు ప్రమాదాలు అరికట్టాలి మృతులు, బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నార్కెట్పల్లి- అద్దంకి రహదారిపై మిర్యాలగూడ బైపాస్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. బైపాస్ లోని వై జంక్షన్ వద్ద నుంచి నందిపాడు చౌరస్తా మీదుగా టాకా రోడ్డు పొట్టి శ్రీరాములు చౌరస్తా, రాజీవ్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర జరుగుతున్న సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రకు మద్దతు తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని నినాదాలు చేస్తుండగా ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. ఈ పాదయాత్రను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రారంభించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయంలోని డిఏఓ శ్రీనివాస్ శర్మ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ బైపాస్ రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నారని దీనివల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం అయ్యారని తెలిపారు. వై జంక్షన్ చౌరస్తా, రవీంద్ర నగర్ క్రాస్ రోడ్ చింతపల్లి బైపాస్, ఈదులగూడ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల అతివేగంగా వచ్చే వాహనాల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రమాదాలను అరికట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం నాలుగు ఫ్లైఓవర్లు బ్రిడ్జిల నిర్మిస్తామని గత ఆరు నెలల క్రితం సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేత శంకుస్థాపన భూమి పూజ చేయించారని తెలిపారు. భూమి పూజ జరిగే ఆరు నెలలు దాటిన ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని, నిత్యం ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ప్రభుత్వం నుండి స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను వెంటనే నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసం సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర చేశామని ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు, గాదె పద్మ జిల్లా నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగా రెడ్డి, పాదురీ శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమిడాల పరశు రాములు, పి.వరలక్ష్మి, చౌగాని సీతారాములు, ఆయూబ్, ఎండి.అంజద్, అరుణ, దేశిరం నాయక్, రాంచంద్రు, కోటిరెడ్డి, దయానంద, పి.గోవర్దన, ఊర్మిల, మున్ని, కౌసల్య, రాంరెడ్డి, కృపాకర్రెడ్డి, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, కోన్రెడ్డి వెంకట్రెడ్డి, బీబమ్మ, సూర్యం, చౌగాని బిక్షం, లింగయ్య, రామకృష్ణ, క్రాంతి, జగన్నాయక్, సాంబ నాయక్ పాల్గొన్నారు.

# సీపీఐ శత జయంతి వారోత్సవాలను జయప్రదం చేయండి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ పిలుపునిచ్చారు. శనివారం చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామంలో సీపీఐ, ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి దున్నేవాడికే భూమి దక్కాలని 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐ పార్టీకి దక్కిందన్నారు. ఈ వారోత్సవాల సభ సందర్భంగా ఈనెల 25న చేర్యాల పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి అంగడి బజారు వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం షాదిఖాన ఫంక్షన్ హాల్ లో సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శులు, మాజీ ఎమ్మెల్యేలు హాజరవుతున్నందున, సీపీఐ కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, పొన్నబోయిన మహేందర్, దండబోయిన వెంకటేష్, బింగి లింగం, శిగుళ్ల నరేష్, కనకయ్య, శ్రీనివాస్, బాబు, శ్రీకాంత్, ఎల్లయ్య, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.